ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ:12.09.2024 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు న్యూఢిల్లీలో రెండవ ఆసియా - పసిఫిక్ మంత్రి వర్గ సదస్సుకు హాజరవుతారు.
2. కేరళలోని తిరువనంతపురంలో ఈరోజు ఐదు రాష్ట్రాల ఆర్థిక మంత్రుల సమావేశం జరుగుతుంది.
3. ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన్-4 వ దశ అమలు ప్రతిపాదనలను కేంద్ర మంత్రిమండలి ఆమోదించింది.
4. వచ్చే నాలుగు రోజుల్లో దేశంలోని తూర్పు , పశ్చిమ, ఈశాన్య మధ్య ప్రాంతాలలో అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

**PM - ASIA PACIFIC CONFERENCE:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు న్యూఢిల్లీలో భారత మండపంలో జరిగే పౌరవిమానాయయనానికి సంబంధించిన రెండవ ఆసియా - పసిఫిక్ మంత్రి వర్గ సదస్సుకు హాజరవుతారు. ప్రధానమంత్రి అన్ని సభ్య దేశాలచే ఢిల్లీ

డిక్లరేషన్ ను ఆమోదించినట్లు ప్రకటిస్తారు. విమానయాన రంగం మరింత ఉన్నత శిఖరాలకు చేరుకునేందుకు ఢిల్లీ డిక్లరేషన్ అనేది దార్శనీకమైన ప్రణాళిక.
నిన్న న్యూడిల్లీలో పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు రెండవ ఆసియా-పసిఫిక్ మంత్రి వర్గ సదస్సు ప్రారంభించారు. పౌరవిమానయాన రంగానికి సంబంధించిన ఆసియా-ఫసిఫిక్ మంత్రివర్గ సదస్సుకు రామ్మోహన్ నాయుడు ఛైర్మన్ గా ఎన్నికయ్యారు. 2035 నాటికి ఏటా 3.5 బిలియన్ ల ప్రయాణికులను చేరే లక్ష్యంగా ఆసియా-పసిఫిక్ విమానాయాన మౌలిక సదుపాయాల్లో వ్యూహాత్మకమైన పెట్టుబడులు పెట్టాల్సిందిగా మంత్రి పిలుపునిచ్చారు. 2025 నాటికి విమానయాన రంగంలో మహిళల భాగస్వామ్యం 25 శాతానికి పెంచడమే భారత్ లక్ష్యమని రామ్మోహన్ నాయుడు ఉద్ఘాటించారు. NSD

## FINANCE MINISTERS CONCLAVE

కేరళలోని  తిరువనంతపురంలో ఈరోజు  ఐదు రాష్ట్రాల ఆర్థిక మంత్రుల సమావేశం జరుగుతుంది. ఆ రాష్ట్ర  ముఖ్యమంత్రి పినరయి విజయన్ సదస్సును  ప్రారంభిస్తారు. కేంద్ర-రాష్ట్ర ఆర్థిక సంబంధాలు  , సమస్యలు, 16వ ఆర్థిక సంఘంలో  సరైన భాగస్వామ్యం కల్పించేందుకు  రాష్ట్రాల అభిప్రాయాలను సేకరించడం ఈ సదస్సు  ముఖ్య ఉద్దేశం.  ఈ సమావేశానికి తెలంగాణ, కర్ణాటక, పంజాబ్, తమిళనాడు మంత్రులు హాజరవుతారు. ప్రతిపక్ష నేత వీడీ సతీశన్ , కేంద్ర ప్రభుత్వ మాజీ ఆర్థిక సలహాదారు డాక్టర్ అరవింద్ సుబ్రమణియన్ , మాజీ మంత్రి టీఎం థామస్ ఇస్సాక్, కేరళ రాష్ట్ర ప్రణాళికా మండలి ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ వీకే రామచంద్రన్ తదితరులు కూడా సదస్సుకు హాజరవుతారు.NSD

**REV-AAP- HARYANA 6TH LIST :** హర్యానా అసెంబ్లీ ఎన్నికల కోసం ఆమ్ ఆద్మీ పార్టీ తన 6వ జాబితాను ప్రకటించింది. జాబితాలో 19 మంది అభ్యర్థులు ఉన్నారు. పంచకుల స్థానం నుంచి  ప్రేమ్  గార్గ్‌ను, కమల్ బిస్లా ఫతేహాబాద్ స్థానం నుంచి పోటీ చేయనున్నారు. అంబాలా సిటీ స్థానం నుంచి కేతన్ శర్మ  , దాద్రీ స్థానం నుంచి ధన్‌రాజ్ కుందును పార్టీ అభ్యర్థిగా ప్రకటించారు.NSD

**HARYANA – NOMINATIONS:** హర్యానా శాసన ఎన్నికలకు నామినేషన్లు దాఖలు చేయడానికి గడువు ఈరోజుతో ముగుస్తుంది. నామినేషన్ల పరిశీలన రేపు జరుగుతుంది. ఈ నెల 16వ తేదీ వరకు నామినేషన్లు ఉపసంహరించుకోవచ్చు. వచ్చే నెల 5వ తేదీన 90 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయి. అక్టోబర్ 8న ఫలితాలు విడుదలకానున్నాయి. NSD

**CABINET:** ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన్-4 వ దశ అమలు ప్రతిపాదనలను కేంద్ర మంత్రిమండలి ఆమోదించింది. గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం నుంచి 2028-29 వరకు చేపట్టే ఈ పథకం కింద 70 వేల 125 కోట్ల రూపాయలను వెచ్చిస్తారని సమాచార ప్రసారాల శాఖ మంత్రి అశ్వని వైష్ణవ్ విలేకరులకు వివరించారు. 25 వేల ఆవాస ప్రాంతాలను అనుసంధానించేలా 62 వేల 500 కిలోమీటర్ల మేర రహదారులు నిర్మిస్తారని చెప్పారు. ఈ పథకం వల్ల సుమారు 40 కోట్ల పని దినాల ద్వారా ఉపాధి లభిస్తుందని మంత్రి చెప్పారు. వాతావరణ అంచానాలను కచ్చితంగా వెల్లడించేందుకు 2 వేల కోట్ల రూపాయలతో 'మిషన్ మౌసం' అమలు చేయాలని కూడా మంత్రిమండలి నిర్ణయించిందని మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు. భూగర్భ విజ్ఞాన శాస్త్ర మంత్రిత్వ శాఖ ఆధ్యర్యంలో చేపట్టే ఈ మిషన్ , కచ్చితమైన వాతావరణ సమచారాన్ని సకాలంలో అందిస్తుందని అన్నారు. NSD

**CABINET –AYUSHMAN BHARATH**

ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన పథకం కింద 70 ఏళ్ల వయసు పైబడిన వృద్ధులకు ఆరోగ్య బీమా కల్పించాలని కేంద్ర కేబినేట్ నిర్ణయించింది. ఈ పథకం కింద 3వేల 437కోట్ల రూపాయలు వెచ్చించనుంది. నిన్న సాయంత్రం న్యూఢిల్లీలో కేబినేట్ సమావేశం అనంతరం కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాతో

మాట్లాడుతూ.. ఆయుష్మాన్ భారత్ పథకం అమలుతో వయోవృద్ధులకు 5లక్షల రూపాయల వరకు ఉచిత చికిత్స లభిస్తుందని తెలిపారు. ఈ పథకం కింద దేశంలో 4.5 కోట్ల కుటుంబాలకు, 6 కోట్ల సీనియర్ సిటిజన్లకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. NSD

**TARANG SHAKTI:** జోధ్ పూర్ లో భారత్ వైమానిక దళ స్థావరంలో నిర్వహిస్తున్న వాయు సైనిక విన్యాసం తరంగ శక్తిని రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ పరిశీలిస్తారు. భారత్ వైమానిక దళానికి సంబంధించిన రక్షణ వైమానిక ప్రదర్శన ఐడాక్స్-24ను ప్రారంభిస్తారు. ఈ రోజునుంచి మూడు రోజుల పాటు జరిగే ఈ ప్రదర్శనలో రక్షణ ఉత్పత్తులు, సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించిన పరిశ్రమలు పాల్గొంటాయి. ఈ కార్యాక్రమం ద్వారా డీపీఎస్, డీఆర్డీవో, ప్రైవేట్ పరిశ్రమలు, అత్యుత్తమ స్టార్టప్ లతో పాటు భారత విమానాయాన రంగానికి సంబంధించిన ప్రముఖులతో చర్చించేందుకు అవకాశం కలుగుతుంది. NSD

**REV. IMD- RAINFALL :** రాబోయే నాలుగు రోజుల్లో దేశంలోని తూర్పు , పశ్చిమ, ఈశాన్య మధ్య ప్రాంతాలలో అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈరోజు మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌లలో భారీ వర్షాలు కురుస్తాయని కూడా IMD అంచనా వేసింది. రేపు బీహార్ , ఒడిశా, జార్ఖండ్ నాగాలాండ్ , మణిపూర్, మిజోరాం, త్రిపురలలో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ వారంలో మధ్య భారతదేశం, కొంకణ్, గోవా, గుజరాత్‌లలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ సంస్థ తెలిపింది. ఇ దిలా ఉండగా ఢిల్లీ, దాని పరిసర ప్రాంతాల్లో అర్ధరాత్రి నుండి తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి.NSD

**BANGLADESH REFORMS**: బంగ్లాదేశ్ లో రాజ్యాంగంతో సహా ఆరు ప్రధాన రంగాలలో సంస్కరణలు తీసుకురావడానికి మధ్యంతర ప్రభుత్వం ఆరు కమిషన్లను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ విషయాన్ని ఆదేశ ప్రధాన సలహాదారులు ప్రొఫెసర్ మహమ్మదీ యునెస్ తెలిపారు. రాజ్యాంగం , ఎన్నికల వ్యవస్థ , న్యాయవ్యవస్థ, పోలీస్, అవినీతి నిరోధక

శాఖ, ప్రజా పరిపాలన , బంగ్లాదేశ్ సంఘ బంద్ సంస్థ , బిఎస్ఎస్ , రంగాల్లో సంస్కరణలు తీసుకురానుంది. ఈ కమిషన్లకు నేతృత్వం వహించేందుకు ఆరుగురు ప్రముఖులను నియమించినట్లు యూనస్ తెలిపారు. కమిషన్ అధికారులతో సమావేశాలు జరిపిన అనంతరం ఇతర సభ్యుల పేర్లను ప్రకటిస్తామని ఆయన తెలిపారు . అక్టోబర్ ఒకటవ తేదీ నుంచి కమిషన్లు విధులు నిర్వహించడం ప్రారంభిస్తాయని అన్నారు . వచ్చే మూడు నెలల్లో పనిని పూర్తి చేస్తాయని చెప్పారు కమిషన్ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలకు ప్రధాన రాజకీయ పార్టీలతో ప్రభుత్వం సంప్రదింపులు జరుగుతుందని ప్రధాన సలహాదారు తెలిపారు.NSD

## PM - ASIA PACIFIC CONFERENCE

Prime Minister Narendra Modi will attend the second Asia-Pacific Ministerial Conference on Civil Aviation at Bharat Mandapam in New Delhi today. The Prime Minister will proclaim the adoption of the "Delhi Declaration," by all the member states. The Delhi Declaration is a visionary roadmap to elevate the region's aviation sector to new heights.

Civil Aviation Minister Rammohan Naidu inaugurated the second Asia-Pacific Ministerial Conference on Civil Aviation in New Delhi yesterday. Mr Naidu was elected the Chairman of Asia-Pacific Ministerial Conference on Civil Aviation. He called for strategic investments in Asia-Pacific aviation infrastructure to accommodate 3.5 billion annual passengers by 2035. He emphasised that India aims to increase women's participation in aviation workforce to 25 percent by 2025. Our correspondent has filed this report:

**(VOICE CAST ENG SUPARNA/HINDI ANAND)**

***This conference and the adoption of the Delhi Declaration represent a significant step forward in advancing safety, security, and sustainability in the Asia Pacific civil aviation sector. It highlights the spirit of cooperation that exists among the countries of this region.India is the fastest growing aviation market in the world and is currently the third largest in the domestic segment. In the last decade, the number of aircraft in India has increased from 400 to more than 800 and airports have exponentially grown from 74 to 157. The government's initiatives***

***<u>like UDAN (Ude Desh ka Aam Nagrik) have enhanced regional connectivity, ensuring that even remote areas are integrated into the aviation network. Suparna Saikia, Akashvani News, Delhi.</u>***

**SHUKLA : ANJALI** **MP-I**
**12.09.2024**
**FINANCE MINISTERS CONCLAVE**

Kerala to host Finance Ministers conclave of five States in Thiruvananthapuram today. The conclave is aimed to gather the opinion of the states on Centre-State financial relations, grievances and the need for a united front to secure a fair share in the 16th Finance Commission. Chief Minister Pinarayi Vijayan will inaugurate the conclave today morning. Meeting will have the participation of ministers from Telangana, Karnataka, Punjab and Tamil Nadu. Opposition leader VD Satheesan, former economic advisor to the central government Dr. Arvind Subramanian, Former Minister TM Thomas Isaac, Kerala State Planning Board Vice Chairman Prof. VK Ramachandran and others will also attend the conclave.

**MAYUSHA/KERALA/MAIL/0736**

**PKM** **DP-I**
**12.09.2024**
**REV-AAP- HARYANA 6TH LIST**

Aam Aadmi Party has announced its 6th list for the Haryana assembly elections today. The list consists of 19 candidates. The party has fielded **Prem Garg** from Panchkula seat, while Kamal Bisla will contest from Fatehabad seat. Ketan Sharma has been declared party candidate from Ambala City seat and Dhanraj Kundu from Dadri seat.

**<><>RAHISUDDIEN/1016HRS**

The filing of nominations for assembly elections in Haryana will end today. The scrutiny of nomination papers will be conducted tomorrow and nominations can be withdrawn till September 16.

Voting for the 90-member Haryana assembly will be held on October 5 and votes will be counted on October 8.

The filing of nominations

**CABINET- PMGSY- IV**

Union Cabinet has given its approval to the proposal of Department of Rural Development for the implementation of the Pradhan Mantri Gram Sadak Yojana -IV (PMGSY-IV) during Financial Year 2024-25 to 2028-29. The total outlay of the scheme will be 70 thousand 125 crore rupees. Addressing media in New Delhi, Information and Broadcasting Minister Ashwini Vaishnaw said that under this scheme, financial assistance will be given for the construction of 62 thousand 500 Kilometres road for providing new connectivity to eligible 25 thousand unconnected habitations. Mr Vaishnaw said that it will create 40 crore humandays employment.

**( Byte - Ashwini Vaishnaw)**

The all-weather roads will play the role of catalysts for the required socio-economic development and transformation of the remote rural areas. While connecting habitations, the nearby government educational, health, market, growth centers will be connected, as far as feasible, with the all-weather road for the benefit of the local people. Under the scheme, the road alignment planning will be undertaken through the PM Gati Shakti portal.

Union Cabinet has given its nod to giving health coverage to all senior citizens who are above 70 years irrespective of income under Ayushman Bharat PM Jan Arogya Yojana with an outlay of 3 thousand 437 crore rupees. Briefing the media after the Cabinet meeting last evening in New Delhi, Union Minister for Information and Broadcasting Ashwini Vaishnaw said the senior citizens will get the facility of free treatment up to 5 lakh rupees. He highlighted that this will cover about 4.5 crore families in the country, and include about 6 crore senior citizens.

Defence Minister Rajnath Singh will observe the ongoing Tarang Shakti exercise at Jodhpur Air Force Station. Mr Singh will also inaugurate the Defence Aviation Expo being organised at Jodhpur Air Force station. This edition of IDAX at Jodhpur, scheduled from 12-14 Sep 24, will have a grand participation from industry and host a wide range of products, technologies.

**SHUKLA : ANJALI** **MP-I**
**12.09.2024**

**REV. IMD- RAINFALL**

India Meteorological Department (IMD) has forecast extremely heavy rainfall over East, West, Northeast and Central regions of the country during the next four days. More from our correspondent.

**VC- H/N- RAHISUDDIN**

**IMD predicted heavy rainfall over Madhya Pradesh, Maharashtra and Uttar Pradesh today. Heavy rainfall is also expected in Bihar, Odisha, Jharkhand Nagaland, Manipur, Mizoram and Tripura tomorrow. The weather agency said, fairly widespread to widespread light to moderate rainfall is very likely over Central India, Konkan, Goa and Gujarat during the week. Meanwhile Delhi and its adjoining areas are witnessing light to moderate rainfall since late night. The rainfall also affected traffic movement in the national capital this morning. RAHISUDDIN RIHAN, AKASHVANI NEWS, DELHI**

**<><>RAHISUDDIEN/0826**

**PKM :: MADHVI DP-II 12.09.2024**

**BANGLADESH REFORM**

In Bangladesh, the interim government announced to form six commissions to bring reform in six major sectors including constitution, Chief Adviser Prof Muhammad Yunus said in a televised speech to the nation yesterday evening. The sectors are the constitution, electoral system, the judiciary, the police, Anti-corruption Commission, and public administration, Bangladesh Sangbad Sangstha (BSS).

Yunus said six eminent citizens have been appointed to head these commissions. The names of the other members of these commissions will be fixed through holding discussions with the heads of the commissions.

He said, the commissions are expected to start their functions from October 1 and they are expected to complete their work within the next three months. The Chief Adviser said based on the commission's report, the government will hold consultations with major political parties at the next stage, reports BSS. More from our Dhaka *Correspondent:*

**(V/C *Navalsang Parmar*)**

***Prof. Yunus said one of the central points of the reform plans is to establish a fair election system and good governance. According to him, reforms in police and public administration, judiciary and anti-corruption commission - is essential for free***

***and fair elections as these institutions are related to the electoral system. He also emphasized for the constitutional reform to ensure representation and interests of people from all walks of life. He also said based on the commission's report, the government will hold consultations with major political parties at the next stage. Navalsang Parmar/Akashwani News/Dhaka Correspondent.***

**NAVALSANG PARMAR/DHAKA/MAIL/1105**